

# చర్యలు తీసుకోండి

- నిధులు రికవరీ చేయండి
- జీడబ్ల్యూపీసీ పూర్వ అధ్యక్ష, కార్యదర్శులపై కలెక్టర్ కు ఫిర్యాదు

2లో..


# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 293
పేజీలు : 08 | వెల: రూ.5/-

సోమవారం
సెప్టెంబర్ 01, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net






- కేసీఆర్ పైనే సీబీఐ కేసులా
- హరీశ్, సంతోష్ వల్లనే అవినీతి మరకలు
- వారి వెనక రేవంత్ రెడ్డి
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

# పార్టీ.. ఉంటే ఎంత? పోతే ఎంత?





కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టేస్థాయికి వచ్చాక పార్టీ ఉంటే ఎంత పోతే ఎంత? అంటూ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కాళేశ్వరం అవినీతిలో హరీశ్ రావుది మేజర్ పాత్ర లేదా అంటూ అమె ప్రశ్నించారు. అందుకే హరీశ్ ను ఇరిగేషన్ మంత్రిగా తొలగించారన్నారు. హరీశ్, సంతోష్ వల్లనే కేసీఆర్ కు అవినీతి మరకలంటూ మండి పడ్డారు. వాళ్ల స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి అనకొండలపై చర్యలుండవా అంటూ నిలదీశారు. వారి వెనక రేవంత్ రెడ్డి ఉన్నాడన్నారు. దమ్ముంటే హరీశ్, సంతోష్ లపై కేసులు పెట్టాలంటూ డిమాండ్ చేశారు. నాపై కుట్రలు చేసినా సహించా.. కేసీఆర్ పై ఆరోపణలు తట్టుకోలేకపోతున్నా అంటూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. నిత్యం తెలంగాణ కోసం పరితపించే కేసీఆర్ పై ఈ వయసులో సీబీఐ ఎంక్వైరీ ఏంటంటూ నిలదీశారు. నా వాఖ్యలు బీఆర్ఎస్ నేతలకు కొంత ఇబ్బందిగా అనిపించినా వాస్తవాలను సరిదిద్దుకోకుంటే పార్టీ ఎలా ముందుకు పోతుందన్నారు. ఒక వైపు ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజ్ లో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చిస్తున్న సమయంలోనే కవిత మీడియాతో మాట్లాడటం హాట్ టాపిక్ గా మారింది.

–వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..



## కేసీఆర్, హరీశ్ లకు ఇక జైలే..

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి, లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్, హరీశ్ రావు, ఇతర బీఆర్ఎస్ నాయకులకు ఇక మిగిలింది జైలు మాత్రమేనని, బెయిల్ కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు. ఈ కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసాధారణమైన నిర్ణయం తీసుకుందన్నారు. కేసీఆర్ కుటుంబం దోచుకున్న లక్ష కోట్లను తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టం కింద తిరిగి వసూలు చేస్తుందన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలోనే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఈ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ కాంగ్రెస్ నేతలంతా కాళేశ్వరంలో జరిగిన అవినీతి వ్యతిరేక పోరాటంలో ఐక్యంగా నిలిచారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్, హరీశ్ రావు తప్పు చేయకుంటే.. స్టే కోసం కోర్టును ఎందు ఆశ్రయిస్తారని బండి సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు.



2లో..

## బతుకమ్మ వేడుకలను విజయవంతం చేద్దాం

- టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- పోస్టర్ ఆవిష్కరణలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

## నిమజ్జనానికి తరలిన గణపతులు



8లో..

# పార్టీ ఉంటే ఎంత.. పోతే ఎంత..?

- కేసీఆర్ పైనే సీబీఐ కేసులా
- హరీశ్, సంతోష్ వల్లనే అవినీతి మరకలు
- వారి వెనక రేవంత్ రెడ్డి
- నాపై పిచ్చి వాగుడు వాగితే తోలుతీస్తా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కవిత మరోసారి అణుబాంబు పేల్చారు. కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశిస్తే రాష్ట్రం భగ్గుమనాల్సి ఉండాల్సిందన్నారు. ఎవరూ స్పందించికపోవడంతో కడుపు రగిలిపోతోందన్నారు. మీడియా ముందుకు వచ్చిన ఆమె ..కాళేశ్వరం అవినీతిలో హరీశ్ రావుది మేజర్ పాత్ర కాదా అంటూ నిలదీశారు. కేసీఆర్ పై మరకలు పడటానికి హరీష్ రావు, సంతోష్ రావే కారణం అంటూ ప్రత్యక్ష ఆరోపణలు చేశారు. వారిద్దదరూ తీవ్రమైన అవినీతికి పాల్పడంతోనే పరిస్థితి ఇంతదాకా వచ్చిందన్నారు. కేసీఆర్ కు డబ్బు యావ లేదని.. నిత్యం తెలంగాణ కోసం పరితపించే వారన్నారు. కానీ హరీష్, సంతోష్ లు మాత్రం భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. అందుకే హరీష్ రావును గతంలో కేసీఆర్ నీటి పారుదల శాఖ మంత్రిగా తొలగించారని కవిత గుర్తు చేశారు.



### ఈ వయసులో సీబీఐ కేసా..

తెలంగాణ ప్రజలకోసం నిత్యం పాటుపడిన తన తండ్రిపై సీబీఐ కేసు నమోదు చేస్తే.. కేసీఆర్ పరువుపోతే తనకు ఆవేదన ఉండదా అంటూ కవిత కంటతడి పెట్టుకున్నారు. ఈ వయసులో కేసీఆర్ పై సీబీఐ కేసా అంటూ మండిపడ్డారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. నాపై కుట్రలు చేసినా సహించా.. కేసీఆర్ పై ఆరోపణలు తట్టుకోలేకపోతున్నా అంటూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. తాను ఇవాళ ఇలా మాట్లాడుతుంటే తన వెనుక ఎవరో ఉన్నారని ఆరోపిస్తారని నిజానికి వారే రేవంత్ రెడ్డితో కలిసి తన తండ్రిపై కుట్ర చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలకు తన వాఖ్యలు కటువుగానే ఉన్నా వాస్తవాలను బేరీజు వేసుకుంటూ పార్టీని ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.



### నాపై పిచ్చి వాగుడు వాగితే తోలుతీస్తా..

నేను ఇట్లా మాట్లాడితే పార్టీలోని కొందరికి గిట్టదని కవిత అన్నారు. నా వాఖ్యలను వక్రీకరిస్తూ ఓ బ్యాచ్ అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. ఎవరైనా నాపై పిచ్చి వాగుడు వాగితే తోలుతీస్తా అంటూ హెచ్చరించారు. ఇక నో కాంప్రమైజ్ అంటూ ప్రకటించారు. తాను జైలులో ఉన్నప్పుడు కూడా అసత్య ఆరోపణలను ట్రోల్ చేశారని మండిపడ్డారు. అవినీతి ఆనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. హరీశ్ రావు, సంతోష్ రావు వ్యక్తిగత స్వార్థం కోసమే అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. ఇద్దరు అధికారులు వందల కోట్లతో పట్టుబడ్డారని వారి వెనుక ఎవరున్నారో తేల్చాలన్నారు. కేసీఆర్ పై సీబీఐ కేసులు పెట్టే అంత పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత..పోతే ఎంత అని ప్రశ్నించారు. ఈ కేసులో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. దమ్ముంటే హరీశ్, సంతోష్ లపై కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.



# చర్యలు తీసుకోండి

- నిధులు రికవరీ చేయండి
- జీడబ్ల్యూపీసీ పూర్వ అధ్యక్ష, కార్యదర్శులపై కలెక్టర్ కు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన పూర్వ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లపై చర్యలు తీసుకోవాలని ఐజేయూ డిమాండ్ చేసింది. తక్షణమే నిధులు రికవరి చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతిపత్రం అందించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసి కేసులు ఎదుర్కొంటున్న పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిధుల రికవరీ అయ్యేలా చూడాలని కోరారు. క్లబ్ కు అట్టి నిధులు జమచేయించాలని కోరారు. క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుతో సామరస్య పూర్వకంగా పలుమార్లు సమావేశాలను అన్ని యూనియన్ల బాధ్యులు, క్లబ్ బాధ్యులతో కలసి ఉమ్మడిగా నిర్వహించినా వారు పెడచెవిన పెట్టడంతో వారిపై చట్టపరమైన చర్యలకు ఆ సమావేశం సిఫార్సు చేసిందన్నారు. ఆ నిర్ణయాలను వారు ధిక్కరించటంతో విధిలేని పరిస్థితుల్లో సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసు విషయంలో చొరవ తీసుకుని వారి నుంచి నిధుల రికవరీ అయ్యేలా చూసి క్లబ్ కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు నిర్ణయించామని కలెక్టర్ కు వివరించారు. తక్షణమే నిధులు రికవరీ చేయించాలని కోరారు. ఈ వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు ప్రెస్ క్లబ్ బాధ్యులు వెల్లడించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, కృష్ణకుమార్ రెడ్డి, నాగరాజు, బండారి ప్రమోద్, సర్వేశ్వర్, రాకేష్, రవి, తదితరులు కలెక్టరేట్ లో కలెక్టర్ స్నేహ శబరీష్ ను కలసి ఫిర్యాదు చేశారు.

# బతుకమ్మ వేడుకలను విజయవంతం చేద్దాం

- పోస్టర్ ఆవిష్కరణలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఆడబిడ్డల పోరుగడ్డ.. వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీరవనితలకు జన్మనిచ్చిన నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసానీయమన్నారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరిలతో కలిసి బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

# జర్నలిస్ట్ నాగరాజుకు మెపా సాయం

- రూ.1,07,669 చెక్ అందజేత

**వరంగల్ వాయిస్, స్నేహనగర్ :** రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న జాతి బిడ్డలకు మెపా ఎల్లవేలలా తోడుగా ఉంటుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో హనుమకొండ జిల్లా స్నేహనగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పల్లెబోయిన నాగరాజు ముదిరాజ్ గాల్ బ్లాడర్ స్టోన్ ఇన్ఫెక్షన్ తో క్రిటికల్ పొజిషన్ కు చేరడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో సర్జరీ జరిగింది. ఇందుకు గాను నాగరాజుకు రూ.4 లక్షలపైన ఖర్చు అయిందని తెలుసుకున్న ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) అధ్వర్యంలో నాగరాజు ఇంటికి చేరుకుని రాష్ట్ర వ్యాప్తంగా 193 ముదిరాజ్ దాతల ద్వారా సేకరించిన రూ.1,07,669 లను మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పులి దేవేందర్ మాట్లాడుతూ మెపా రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ముదిరాజ్ జాతి బిడ్డలకు తోడుగా ఉంటుందన్నారు. ఎవరికి ఎప్పుడు ఆపద వచ్చినా తోచిన సాయం అందిస్తుందన్నారు. జర్నలిస్ట్ పల్లెబోయిన నాగరాజుకు మెపా ఎల్లవేలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చేసిన దాతలందరికీ ధన్యవాదాలకు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. జాతి సేవకు అందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్ర సలహా దారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమంలో మెపా పలు సంఘాలకు ఆదర్శంగా ఉందన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా అందరూ మెపాతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్, రాష్ట్ర కార్యదర్శి నీరటి



రాజు, ఉపాధ్యక్షులు పొన్నం రాజు, గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ళ శ్రీధర్, పోలుదాసరి రాము, బైరీ సోమన్న ముదిరాజ్, బోడ రంజిత్, ఒద్దుల హరీష్, కట్ల విజయ్, పిట్టల రాజు, మిట్టపల్లి సాంబయ్య, కాజీపేట బాబన్న, గోనెల సాగర్, గోనెల దేవేందర్, పిట్టల దినేష్, బాలబోయిన సంతోష్, గోనెల సాయి రామ్, నర్ర శివాజీ, సుధాకర్, విక్రమ్, సూరిలతో పాటు ఏనుగలగడ్డ ముదిరాజ్ యువత పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

◆ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, పరకాల:** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకావడం లేదని, ప్రజలు త్వరలో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు, దామెర, గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన పార్టీ సమావేశాలపై ఆయన సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని, తప్పుడు కేసులు పెడితే ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేశామా అని ప్రజలు బాధపడుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం ఓట్లు బీఆర్ఎస్‌కే వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధర్మారెడ్డి పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేసి ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని ఆయన నొక్కి చెప్పారు. ఈ సమావేశంలో ఆత్మకూరు, దామెర, గీసుగొండ మండలాల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలకు పరామర్శ..

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. పరకాల పట్టణంలో మరణించిన పూజారి సాంబయ్య, అల్లె సారయ్యల కుటుంబాలను ఆయన పరామర్శించి, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల మరణానికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, వెల్లంపల్లి గ్రామంలో మరణించిన రాసమల్ల మొగిలి మరియు గోగుల సులోచన కుటుంబాలను కూడా ఆయన పరామర్శించి, వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గణపేశ్వరుడికి కరెన్సీ మాల

**వరంగల్ వాయిస్, గణపురం:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, కాకతీయుల కళాక్షేత్రంగా పేరొందిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలోని గణపేశ్వరుడికి సోమవారం ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో దేవుడిని కొత్త కరెన్సీ నోట్ల హారాలతో అలంకరించారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా కరెన్సీ నోట్ల మాలలతో అలంకరించడం ఈ ఆలయంలో ఆనవాయితీగా వస్తోంది. గణపతి నవరాత్రులతో పాటు సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కరెన్సీ మాలలతో అలంకరించిన గణపేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## మార్కండేయ ఆలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్:** మార్కండేయ స్వామి ఆలయం సమీపంలో అయ్యగారు గెంట్యాల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద వారాల రవి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి చిప్ప వెంకటేశ్వర్లు నేత ముఖ్య అతిథిగా హాజరై గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గెంట్యాల నాగరాజు, దువ్వల రాజేందర్, జగన్, గోరంట్ల రాజయ్య, కూచన పోతరాజు, మండల శంకర్, బస్వరాజు మల్లేశం, మానగాని సంతోష్, కుసుమ వరుణ్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమంలో భక్త మండలి బృందం చిప్ప వెంకటేశ్వర్లను సత్కరించింది.

# మోడీపై రాహుల్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

■ రేగొండలో రాహుల్ దిష్టిబొమ్మ దహనం

**వరంగల్ వాయిస్, రేగొండ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ రేగొండ మండలంలో బీజేపీ శ్రేణులు ఆదివారం ఆందోళన చేపట్టారు. బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి–పరకాల రహదారిపై ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలను పరాశక్తిగా పూజించే ఈ దేశంలో ప్రధాని తల్లిని దూషించడం రాహుల్ గాంధీ సంస్కారహీనతకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే బీజేపీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అవినీతికి పర్యాయపదంగా మారారని, వారు దేశానికి చీడపురుగుల్లాంటి వారని విమర్శించారు. కాంగ్రెస్ పూర్తిగా నశించేంతవరకు దేశానికి విముక్తి లభించదని, స్థిరమైన పాలన అందిస్తున్న మోదీని ఎదుర్కోలేకనే ఇటువంటి అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్, పెండ్యాల రాజు, జిల్లా ఐటీ సెల్



నాయకులు సుదాటి వేణు, శాయంపేట మండల అధ్యక్షులు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు దయ్యాల కిరణ్, తూర్పటి మల్లేష్, మండల నాయకులు సత్తెనపల్లి శ్రీధర్, మండల ఉపాధ్యక్షులు సర్వు కుమార్, శివకృష్ణ, గుర్రాల రఘు, మండల కార్యదర్శి మొగుళ్ళ నరహరి, బీజేవైఎం నాయకులు గుర్రం రమేష్, గుండెకారి గణేష్, బూత్ అధ్యక్షులు చల్ల విక్రమ్, నేరెళ్ల శంకర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆందోళనలో ఎస్ఐతో వాగ్వాదం..

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సమయంలో బీజేపీ నాయకులకు, ఎస్ఐ రాజేష్‌కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, బీజేపీ కార్యకర్తలు శాయంపేట మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరహరిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి గొప్ప నాయకుడిపై రాహుల్ గాంధీ వ్యక్తిగత దూషణలు చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయమని అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య పరిమితులను దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తప్పుడు రాజకీయాలను అడ్డుకోవడానికి బీజేపీ ఉద్యమం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, పోల్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కార్యదర్శులు మేకల సుమన్, జొన్నొత్తుల జీవన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసని నవీన్, ముల్కనూరి వెంకటేష్, గొండ శ్రీనివాస్, నాతి విద్యాసాగర్, పున్నం సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, కన్నెబోయిన రమేష్, రాజోజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తన జన్మదిన వేడుకలను సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లతో సహా అన్ని స్థానాలను గెలుచుకోవాలని ఆయన సూచించారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు.

### రక్తదాన శిబిరం..



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా పరకాల క్యాంపు కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ శిబిరంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి రక్తదానం చేసి, అందరికీ స్ఫూర్తినిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల మాజీ ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అలాగే తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు వంటి అధికారులు కూడా పాల్గొన్నారు.

# మున్నేరు వాగులోకి దిగవద్దు

## సీఐ చంద్రమౌళి హెచ్చరిక



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున, చేపల వేట లేదా ఈత కోసం ఎవరూ నీటిలోకి దిగవద్దని డోర్నకల్ సీఐ చంద్రమౌళి ప్రజలను హెచ్చరించారు. సోమవారం ఆయన ఎస్ఐ వంశీధర్‌తో కలిసి మండలంలోని పలు చెరువులు, కుంటలతో పాటు మున్నేరు వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వాగులు, చెరువులు నిండి ప్రమాదకరంగా మారాయని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు నీటి దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



**వరంగల్ వాయిస్, చిట్యాల :** గణపతి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఐదవ రోజున శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ సిద్ధి బుద్ధి వరసిద్ధి గణపతి, వరలక్ష్మీ దేవి స్వరూపంగా భావిస్తూ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించనున్నారు. ఈ హోమం నిర్వహించడం వల్ల కుటుంబంలో ఆనందం, చేపట్టే పనుల్లో విజయం, వృత్తి, విద్య, ఉద్యోగాల్లో పురోగతి లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ధన, ధాన్య, వస్తు, వాహనాలు అనుకూలించి, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు, పశువులు, శిశువులు అనుకూలంగా ఉండాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



**వరంగల్ వాయిస్, నడికూడ:** పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి (చందు) మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని, ఆ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా, రైతులు పంట సాగుకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమై, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మేడిపల్లి శోభన్, సమన్వయ కమిటీ సభ్యులు చందా కుమారస్వామి, తిప్పర్తి సాంబశివ రెడ్డి, పులిగిల్ల మాజీ సర్పంచ్ పాలకుర్తి సదానందం, మండల యూత్ నాయకులు ముస్కే రాము, దోమ పవన్, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకమల్ల వెంకటేష్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, యూత్ నాయకులు, స్థానిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దాసు రఘురాం జీవితం ఆదర్శప్రాయం

## ◆ తాటిపాముల వెంకట్రాములు

**వరంగల్ వాయిస్, వరంగల్:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన రిటైర్డ్ ఎస్ఐ రఘురాం జీవితం ఆదర్శప్రాయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఆయన నీతి, నిజాయితీ, నిబద్ధతతో తన వృత్తి ధర్మాన్ని పాటించి ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఆదివారం హనుమకొండలోని రఘురాం నివాసానికి చేరుకున్న వెంకట్రాములు ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘురాం తండ్రి దాసు కుమారస్వామి నిజాం రాచరిక వ్యవస్థకు, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుడని గుర్తుచేశారు. తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు రఘురాం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. రఘురాం కుమారుడు దాసు సురేష్ కూడా తాత, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సమాజంలోని అణగారిన వర్గాల సేవకు తన జీవితాన్ని అంకితం చేశారని వెంకట్రాములు అభినందించారు. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక



అధ్యక్షుడిగా బీసీల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తూ, వారిలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తున్నారని ప్రశంసించారు. రఘురాం అందించిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సామాజిక న్యాయం కోసం కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వెంకట్రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వలభోజు వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, వరంగల్ మండల ప్రధాన కార్యదర్శి మేడిది అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి పరికరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 ‘పెన్షన్ విద్రోహ దినం’

**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** ఎన్నికల సమయంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఆ వాగ్దానాన్ని విస్మరించాయని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యు. మహేందర్, ఎ. శ్రవణ్ కుమార్ ఆరోపించారు. ప్రభుత్వాలు ఇప్పుడు ‘యూనిఫైడ్ పెన్షన్’ అనే కొత్త పథకాన్ని తీసుకొచ్చి ఉద్యోగులను మోసం చేస్తున్నాయని వారు అన్నారు. దీనికి నిరసనగా సెప్టెంబర్ 1వ తేదీని ‘పెన్షన్ విద్రోహ దినం’గా పాటించారు. వారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 30వ తేదీలోపు ఎన్‌పీఎస్ కింద నమోదైన ఉద్యోగులు ఈ కొత్త పథకంలో చేరాలని గడువు విధించినప్పటికీ, దేశవ్యాప్తంగా కేవలం 33 వేల మంది ఉద్యోగులు మాత్రమే చేరారని తెలిపారు. ఈ కొత్త పథకం ఉద్యోగులకు మరింత ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఆర్థిక, సామాజిక భద్రతను ఇవ్వని ఎన్‌పీఎస్–యూపీఎస్ పెన్షన్ పథకాలను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2004 ఏప్రిల్ 1 తర్వాత ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారంతా కంట్రిబ్యూటరీ పెన్షన్ పరిధిలోకి వచ్చారని, ఈ పథకం ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వకపోగా, మరింత అనిశ్చితి, ఆందోళన, ఆర్థిక భారాన్ని మోపుతుందని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్ కంటే అధ్వాన్నంగా ఉన్న ఎన్‌పీఎస్–యూపీఎస్ రద్దు కోసం ఉద్యోగులందరూ పోరాడాలని, తద్వారా పాత పెన్షన్ సాధించుకోవాలని పిలుపునిచ్చారు.




# ప్రత్యేక అధికారి వెంకటనారాయణ సేవలు చిరస్మరణీయం

## ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె. విజయ భాస్కర్ బదిలీపై పెద్దపల్లి జిల్లా పశువైద్యాధికారిగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయనకు పరకాల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, విజయ భాస్కర్ కేవలం ఆరు నెలల కాలంలోనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమర్థవంతంగా పాలన అందించారని ప్రశంసించారు. ఆయన బదిలీ బాధాకరమైనప్పటికీ, పదోన్నతిపై వెళ్లడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ పరకాల మండలంలో అనుభవజ్ఞులైన ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఉండటం వల్ల తాను ప్రత్యేక అధికారిగా ఎలాంటి ఇబ్బందులు పడలేదని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కలిసి డాక్టర్ విజయ భాస్కర్‌ను శాలువా, మెమొంటో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, పశు సంవర్ధక శాఖ అసోషియేషన్ ప్రతినిధులు, కార్యాలయ పర్యవేక్షకురాలు సీహెచ్. శైలశ్రీ, ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, కార్యదర్శులు సుమలత, రిజ్వానా, శ్రీనివాస్, ప్రవీణ్ కిరణ్, టెక్నికల్ అసిస్టెంట్లు సుమలత, కుసుమ, ఫీల్డ్ అసిస్టెంట్ కోమల, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికలు త్వరగా నిర్వహించాలి

## ◆ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించిన ‘నో ఎలక్షన్స్ నో జస్టిస్’ అనే వాల్ పోస్టర్‌ను సోమవారం వరంగల్‌లో ఆవిష్కరించారు. జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశానుసారం బార్ అసోసియేషన్ హాల్‌లో పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడం, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడం, అడ్వకేట్స్ రక్షణ చట్టం కోసం కృషి చేయడం, జూనియర్ న్యాయవాదుల సంక్షేమం కోసం పోరాడటం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అన్ని జిల్లాల న్యాయవాదులు




హైదరాబాద్‌లో జరిగే ఈ సమావేశానికి హాజరై, తమ డిమాండ్లకు మద్దతుగా గళమెత్తాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు నిమ్మాని శేఖర్ రావు, ముదసిర్ అహ్మద్ కయూమ్, గునిగంటి శ్రీనివాస్, ఎలకుర్తి ఆనంద్ మోహన్, రంజిత్ గౌడ్, జిల్లా న్యాయవాదులు గన్ను హరి హర కుమార్, శ్రీనాథ్, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి పరపతి సంఘం వార్షికోత్సవం

◆ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, వరంగల్:** ఆర్థికంగా పరస్పరం సహకరించుకోవడానికి పరపతి సంఘాలు ఎంతగానో ఉపయోగపడతాయని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అభివృద్ధికి సభ్యులందరూ సహకరించుకోవాలని ఆమె కోరారు. ఆదివారం రంగశాయిపేటలోని కాంక్ష కన్వెన్షన్ హాల్‌లో పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం 24వ వార్షికోత్సవం (12వ మహాసభ) సంఘం అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి, పలు తీర్మానాలను ఆమోదించారు. అనంతరం పరపతి సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ 2001లో రంగసాయిపేట, శంభునిపేటలోని పద్మశాలీలను ఏకం చేసి, ఈ సంఘాన్ని స్థాపించిన బిట్ల వెంకటయ్య, కేదాసి ఉప్పలయ్య, చింతల రాజయ్య, ఆడెపు వెంకటస్వామి వంటి పెద్దల ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత నూతన కమిటీతో పాటు సభ్యులందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథి గుండు చందన, జాతీయ స్థాయిలో ఫోటోగ్రఫీలో అవార్డు పొందిన వనం శరత్, సంఘ వ్యవస్థాపకుడు ఆడెపు వెంకటస్వామిలను సంఘ కార్యవర్గం శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించింది. పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం, రంగసాయిపేట, శంభునిపేట నూతన కార్యవర్గ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనది. గౌరవ అధ్యక్షులుగా ఆడెపు వెంకటస్వామి, అధ్యక్షుడిగా గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి: పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కోశాధికారిగా దేవులపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా గుండు శ్రీరంగం, పసుపునుటి కోటేశ్వర్, సహాయ కార్యదర్శులుగా కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ, వలుపదాసు రాజశేఖర్, వనం వేణు, అనుమాండ్ల ఉపేందర్, పలుపదాసు కృష్ణ, గుండు మోహన్, దేవులపల్లి శ్రీనాథ్, ఆర్గనైజర్లుగా చిమ్మని చంద్రమౌళి, దేవులపల్లి రవీందర్, కందగట్ల శ్రీరాములు, చిమ్మని పెద్దిరాజు, సహాయ కోశాధికారులుగా అనుమాండ్ల రమేష్, బూర రవీందర్, గుండు సురేష్ కార్యవర్గ సభ్యులుగా గుండు సదానందం, గుండు సత్యనారాయణ, పరికిపండ్ల రమేష్, పరిమళ గౌరమ్మ, బలబద్ర నిర్మల, దేవులపల్లి శ్రీకాంత్, కూరపాటి సమ్మయ్య, వనం నరసయ్య, కందగట్ల రాజ్ కుమార్, వనం శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా పసుపునుటి కోటేశ్వర్, దేవులపల్లి దయాకర్ వ్యవహరించారు.

## ఇందిరమ్మ కాలనీవాసులకు న్యాయం చేయండి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్‌లోని దర్గా కాజీపేట ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేదల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న గంకిడి శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ వాసులు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను కోరారు. సోమవారం కాలనీ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబర్ 299లో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిందని తెలిపారు. ఈ స్థలాల్లో వందల మంది ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని, మరికొందరు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఈ క్రమంలోనే దర్గా కాజీపేటకు చెందిన గంకిడి శ్రీనివాస్‌రెడ్డి రెండు నెలల కిందట ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే హద్దు రాళ్లను పాతాడని ఆరోపించారు. దీనిపై ప్రశ్నించిన కాలనీవాసులను భూమి తనదేనని బెదిరిస్తున్నాడని వాపోయారు. దీనిపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదని, దీంతో శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. పైసాపైసా కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లను ఖాళీ చేయాలని బెదిరిస్తున్నారని, వెంటనే స్పందించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను వేడుకున్నారు. ప్రభుత్వం పేదలకు కేటాయించిన స్థలాన్ని కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్న శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు నారాయణగిరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం ఆస్పత్రి వద్ద అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సిటీ కేర్ ఆసుపత్రి (సీకేఎం) సమీపంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్, భద్రకాళీ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు జారతి వెంకట్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు వారు గణపతికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు భాషాపక సదానందం, మిట్టపల్లి సంజయ్ చందర్, కొమ్ము అమర్, పోలెపాక యాకూబ్, షాబాద్ రణదీప్ ఠాగూర్, బజరంగ్ సింగ్, కూరగాయల మార్కెట్ వర్తక సంఘం సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

• ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్



**వరంగల్ వాయిస్, వరంగల్:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 'పెన్షన్ విద్రోహ దినం' సందర్భంగా వరంగల్‌లో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వద్ద జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ, సీపీఎస్ పథకం లక్షలాది ఉద్యోగుల వృద్ధాప్య భద్రత, వారి కుటుంబాల సంక్షేమాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించకుండా, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చేలా ఉన్న ఈ సీపీఎస్ విధానాన్ని గత 20 ఏళ్లుగా రద్దు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు, జేఏసీ నేత అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ, పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు అని, రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న సీపీఎస్ ఉద్యోగుల సంక్షేమం కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డబ్బులను స్టాక్ మార్కెట్లో పెట్టి పెన్షన్ ఇవ్వడం అనేది వారి వృద్ధాప్య జీవితాన్ని పణంగా పెట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ పక్షాన పెండెం రాజు మాట్లాడుతూ, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పెన్షనర్ల సంఘాల నేతలు, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు, వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల జేఏసీ నేతలు బైరీ సోమయ్య, పెండెంరాజు, గణిపాక రాజ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గాజే వేణు గోపాల్, ఫణి కుమార్, పుల్లూరు వేణు గోపాల్, సదానందం, పనికెల రాజేష్, కిరణ్ గౌడ్, రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని, సిద్ధివినాయక యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో స్థానిక మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల నిర్వహణతో గణపతి మండప ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో ఆహ్లాదకరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంచుతాయని వారు అన్నారు. ఈ పోటీలను వీక్షించడానికి స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని నిర్వాహకులు అభినందించారు.

## 19వ డివిజన్‌లో మహా అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్స్ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 35వ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వంగరి జయప్రకాష్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ పూజా కార్యక్రమాలతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్, అంత్యాక్షరి వంటి వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు సాంబార్ మల్లేశం, విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, కోశాధికారి రామ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు ఓరుగంటి రాజేందర్, కొక్కొండ వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు దాసి నాగరాజు, భోగ విజయ్ కుమార్, భోగ భారత్, భోగ రవికుమార్, ధార రాము, దాసి సాయికుమార్, దోంతుల బుచ్చయ్య, కారణాల సాయి రామ శివ, రామ కార్తీక్, కోట కిషన్, మామిడాల సతీష్, హిందూ కట్టర్, దాసి జయప్రకాష్, అడుప ప్రవీణ్ కుమార్, భోగ శ్రీనివాస్, దాసరి మల్లికార్జున్, భోగ శశాంక్, కుమ్మరికుంట్ల మహేందర్, నల్ల కృష్ణ, భోగ భారత, వొల్లల భిక్షపతి, కర్నాల సాయి రామ కార్తీక్, అడుప ప్రవీణ్ కుమార్, రామ కిరణ్, భోగ జయవర్ధన్, భోగ సిద్ధు, కొక్కొండ డా అఖిల్, దాసి సుహాస్ కృష్ణ, రామ చరణ్, కర్నాల చరణ్, రామ శివ, నల్ల కృష్ణ, దుంపేటి శివ, కుమ్మరికుంట్ల జగదీశ్వర్, సర్వం శ్రవణ్, యూత్ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 20వ డివిజన్‌లో ..

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాశిబుగ్గ 20వ డివిజన్‌లో న్యూ కళాంజలి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూ కళాంజలి యూత్ అసోసియేషన్ సభ్యులు తోట బాలరాజు, పెసరు రాజేష్ రెడ్డి, కొడారి రవి ప్రదీప్, బలభద్ర సాంబయ్య, గోరంట్ల వేణు, సామల సాయి, ధారా నారాయణ, తోట తరుణ్, తోట బబుల్, ధారా రాము, గోరంట్ల సతీష్, కర్రే రవికుమార్, దూడం రాజనారాయణ, బలభద్ర రాజు, దారా రాజేశ్వరరావు, దారా సురేష్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ సేవలు అభినందనీయం



**వరంగల్ వాయిస్, మంచిర్యాల :** మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎం అండ్ హెచ్ఓ) డాక్టర్ హరీష్ రాజ్ ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఐ లైఫ్ కన్వెన్షన్ హాల్‌లో వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ డాక్టర్ హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా అందించిన సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. అనంతరం డాక్టర్ హరీష్ రాజ్–పద్మ దంపతులను ఘనంగా శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎన్‌హెచ్ఎం యూనియన్ అధ్యక్షుడు, ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.సురేష్ నాయక్, మంచిర్యాల డీఎంహెచ్ఓ కార్యాలయం డీపీఎంయూ సెక్షన్ ఉద్యోగులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన పలకల అమృతమ్మ ఇటీవల మరణించారు. ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేయడానికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ. 6,000 పెంచాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ. 6,000 పెంచాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. గోవర్ధన్, సుతారి రాములు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలోని బాల సముద్రంలో ఉన్న ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన రాష్ట్ర సమితి సమావేశంలో వారు ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సమావేశానికి బి. గోవర్ధన్ అధ్యక్షత వహించగా, సుతారి రాములు కార్యదర్శి నివేదికను సమర్పించారు. తమిళనాడులో జరిగిన ఆల్ ఇండియా బీడీ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ తీర్మానం ప్రకారం డిసెంబర్ 9, 10 తేదీలలో హనుమకొండలో జాతీయ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరుగుతాయని ప్రకటించారు. సమావేశానికి ముందు, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన సేవలకు జోహార్లు పలికారు. ఈ జిల్లా నుండి సీపీఐ రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికైన తోట భిక్షపతిని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

◆ ములుగు కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దివాకర టీఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావులకు విన్నవించుకున్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అందిన 50 దరఖాస్తులలో గృహ నిర్మాణ శాఖకు 9, భూ సమస్యలకు 8, ఉపాధి కల్పనకు 5, పెన్షన్‌కు 5, ఇతర శాఖలకు సంబంధించిన 23 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. ఈ దరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశామని, ఈ నెల 6వ తేదీ వరకు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. తక్షణ సహాయం కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పాల్గొన్నారు.

# సమాజ వైభవానికి కళలే ప్రతీక

■ కార్పొరేటర్ చాడ స్వాతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** సమాజం యొక్క చారిత్రక, సాంస్కృతిక వైభవాన్ని ప్రస్ఫుటింపజేసేవి కళలే అని 57వ డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి–శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి హనుమకొండ రాంనగర్‌లోని భువనేశ్వరి మాత ఆలయంలో, శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన "సాంస్కృతిక సౌరభం" నృత్య ప్రదర్శనల ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓరుగల్లు కళాకారులు తమ అద్భుత ప్రతిభతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పారని ప్రశంసించారు ఆలయ కమిటీ చైర్మన్ మోత్కూరి రామేశ్వర రావు మాట్లాడుతూ ఈ సాంస్కృతిక ప్రదర్శనలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని, కళాకారులకు అభినందనలు తెలిపారు. వరసిద్ధి వినాయక కమిటీ చైర్మన్ చాగర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించడానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమ సమన్వయకర్త గుండవరం విధ మౌళి మాట్లాడుతూ ఓరుగల్లు సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక అని, పండితుల నుంచి సామాన్యుల వరకు అందరినీ అలరించే కళలను నిరంతరం ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ప్రముఖ నాట్యాచార్యులు భీంపల్లి సుధీర్ రావు మాట్లాడుతూ తమ స్వస్థలంలో భువనేశ్వరి మాత సన్నిధిలో ప్రదర్శన ఇవ్వడం చాలా సంతోషాన్ని, సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. సుధీర్ రావు శిష్య బృందం ప్రదర్శించిన విశ్వనాథామృతం, శివ స్తుతి వంటి శాస్త్రీయ నృత్య రీతులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వారి నాట్య భంగిమలకు ముగ్ధులైన ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో కళాకారులను అభినందించారు. కార్యక్రమం ముగింపులో కళ రంగానికి విశేష కృషి చేస్తున్న భీంపల్లి సుధీర్ రావును కార్పొరేటర్ చాడ స్వాతి–శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మోత్కూరి రామేశ్వర రావు, వరసిద్ధి వినాయక కమిటీ చైర్మన్ చాగర్ల శ్రీనివాస్, విగ్రహ దాత సూరినేని నవీన్ రావు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కళాభిమానులు, కళాకారిణుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# రైతులకు సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో రైతులకు సాంప్రదాయ సాంకేతిక పరిజ్ఞానాలపై (ఇండైజెనస్ టెక్నికల్ నాలెడ్జ్ – ఐటీకేస్) అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్. యూనివర్సిటీ డీన్ డాక్టర్ భూపాల్ రాజ్, కోఆర్డినేటర్ జి. శ్రీకర్ రెడ్డి, ముత్త శ్రావ్య, దివ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులైన పూజ, సంజన, నవ్య, సౌజన్య, శివాని, సుమంజలి, నందిని రైతుల సమక్షంలో సహజ వ్యవసాయంలో ఉపయోగించే వివిధ ద్రావకాల తయారీని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అందులో అండార్క్, సంజీవక్, అమృతపాని, నీమాస్త్ర, జీవామృతం, పంచగవ్య, బీజామృతం వంటి వాటిని చేసి చూపించారు. రైతులకు సులభంగా అర్థమయ్యేలా ప్రతి ద్రావకం తయారీ విధానం, వాడుక, వాటి ప్రయోజనాలను వివరించారు. రసాయన ఎరువులపై ఆధారపడకుండా, పంటలకు ఆరోగ్యకరమైన పెరుగుదల కలిగించడానికి ఈ సాంప్రదాయ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ఈ సాంప్రదాయ పద్ధతులపై ఆసక్తి చూపించి, తమ పొలాల్లో వీటిని వినియోగించుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం రైతులలో మంచి అవగాహన కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

# అనారోగ్యంతో అంకం అరుంధతి మృతి

◆ రూ. లక్ష ఆర్థిక సాయం చేసిన స్నేహితులు





**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ ఉర్సు కురుమవాడకు చెందిన అంకం అరుంధతి అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆదివారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఆమెకు భర్త శ్రీనివాస్‌తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అరుంధతి మరణం పట్ల ఆమె చిన్ననాటి స్నేహితులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరీమాబాద్‌లోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో 1988–89 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థులు ఆమె కుటుంబానికి అండగా నిలిచారు. మానవత్వంతో ముందుకు వచ్చి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని సేకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా, అరుంధతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమెతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మీయ సాయం, స్నేహానికి నిదర్శనంగా నిలిచింది.

# శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

### జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు



శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు– వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు– తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు– బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడిరచనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు– పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ– వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ–వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు– తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.






# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. దానికి నిర్మాత క్లారిటీ– ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు– తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార–2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది.

# రెండుమూడేళ్లు పట్టవచ్చు..




'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడిరచారు. తాజగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు– ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ–విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు.

# ఇక ఏడాదికో సినిమా చేస్తా

### ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క



అనుష్క ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా– ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ–' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ– నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ–వలే చెప్పిన విషయం తెలిసిందే.



# భక్తి తోనే మోక్షం

- గణపతికి 108 రకాల నైవేద్యాలు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- సత్యం ఇనిస్టిట్యూట్ లో ఘనంగా నవరాత్రోత్సవాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** భక్తి మార్గంతోనే మోక్షం ప్రాప్తిస్తుందనీ, ఆధ్యాత్మికతతో విశ్వశాంతి చేకూరుతుందని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పేర్కొన్నారు. వరంగల్ లోని సత్యం కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ లో భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం గణనాథునికి 108 రకాల ఫల, పిండి పదార్థాలతో నైవేద్యాలు సమర్పించారు. సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థల అధినేత, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో వినాయకుడిని పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయన్నారు. గత 24 సంవత్సరాలుగా తమ సంస్థలో నవరాత్రి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా స్వామివారి కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని రవికుమార్ ఆకాంక్షించారు. ఆరోగ్యమే మహా భాగ్యమని ప్రతీ ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశ్యంతో డ్రై ఫ్రూట్స్ గణపతిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గణపతి వేడుకలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.



### రంగసాయిపేటలో 35 రకాల నైవేద్యాలు..

రంగశాయిపేట 42వ డివిజన్ కాపువాడలోని సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం ఆవరణలో సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల్లో సోమవారం స్థానిక మహిళలు 35 రకాల ప్రసాదాలను స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. పూజానంతరం స్వామి వారికి భజనలతో మహా హారతి ఇచ్చారు. యూత్ సభ్యుల ఆధ్వర్యంలో, దాతల సహాయసహకారాలతో ప్రతీ సంవత్సరం నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో వినాయక పూజ, కుంకుమ అర్చన, సరస్వతి పూజ, చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమాలు, నిమజ్జనోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం కార్యవర్గ సభ్యులు, సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నెక్కొండ నీటిపారుదల ఈఈగా సురేష్

- అభినందించిన సిబ్బంది


**వరంగల్ వాయిన్, నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ నీటి పారుదల శాఖ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఈఈ)గా పడాల సురేష్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు అదే నీటిపారుదల శాఖ పరకాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డీఈఈ)గా ఇప్పటివరకు పనిచేస్తున్న సురేష్ కు ఈఈ గా పదోన్నతి లభించడంతో ఆయన పరకాలలో రిలీవ్ అయి నెక్కొండ ఈఈ గా బాధ్యతలు చేపట్టారు. నెక్కొండ ప్రస్తుత ఈఈ యాదగిరి అదే ప్రమోషన్ లభించి, సూర్యాపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొత్త ఈఈ సురేష్ ను సిబ్బంది కలిసి పుష్పం అందించి శుభాకాంక్షు తెలిపారు. ఈఈకి అభినందనలు తెలిపిన వారిలో నెక్కొండ నీటిపారుదల విభాగం ఇంచార్జి సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ అచ్యుత అనిల్ కుమార్, ఎస్ఏలు ఎం.కరుణాదేవి, హిమబిందు జేఏ రమేష్, టీవో చంద్ర శేఖర్, ఆర్ఏ కనకరాజం, ఓఎస్ లు నవ్య, లక్ష్మి, కుమారస్వామి, శ్రీరామ్ ఉన్నారు. ఈ మేరకు అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సిబ్బంది ముందుండాలని అన్ని వర్గాలకు నీటిపారుదల సేవలను అందించి మన నెక్కొండ సర్కిల్ కు ప్రత్యేక గుర్తింపు తేవాలని నూతన ఈఈ సురేష్ తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.

# పరకాల మారణకాండకు 78 ఏళ్లు

- 1947 సెప్టెంబర్ 2 ఉద్యమకారులపై కాల్పులు
- పరకాల అమరవీరులకు ఘన నివాళులు



**వరంగల్ వాయిస్, పరకాల :** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం పరకాలలో 1947 సెప్టెంబర్ 2 మంగళవారం జరిగిన హింసాత్మక ఘటనకు 78 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆనాటి నిజాం పోలీసులు, రజాకార్ల తుపాకుల బలైన అమరవీరులకు మంగళవారం జోహార్లు అర్పించేందుకు అంతా సిద్ధమయ్యారు. భారతదేశానికి 19 47 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబద్ సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్రం లభించలేదు. దీంతో హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయాలన్న ఉద్యమాన్ని ఉదృతం చేశారు. ఈ సందర్భంగా 2 సెప్టెంబర్ 1947 మంగళవారం రోజున పరకాల తాలూకాలోని అనేక గ్రామాలకు చెందిన నాలుగు వేల మంది ప్రజలు త్రివర్ణ పతాకాలతో ఊరేగింపు జరుపుతుండగా, నిజాం మిలిటరీ పోలీసులు మూకుమ్మడిగా తుపాకీ గుండ్ల వర్షం కురిపించడంతో ఊరేగింపులో ఉన్న 15 మంది దేశభక్తులు, స్వాతంత్ర సమరయోధులు రక్త తర్పణం చేసి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే నిజాం మిలిటరీ పోలీసులు రజాకార్లు గ్రామాలపై బడి దాడులు నిర్వహించారు. రంగాపురంలో జరిగిన దాడిలో అనేక గృహాలను అగ్నికి ఆహుతి చేశారు. అనేక మందిని చిత్రహింసలకు గురి చేశారు. అంతేకాకుండా గ్రామంలోని వందలాది మందిని చావడి, దేవాలయం దగ్గరకు పిలిపించి జతలు, జతలుగా చేతులు కట్టేసి, వేప చెట్టుకు వేలాడదీసి ఆ గ్రామానికి చెందిన ముగ్గురు దేశభక్తులను తుపాకులతో కాల్చి చంపారు. ఆ కాల్పుల్లో రంగాపురం గ్రామానికి చెందిన ఆకుతోట మల్లయ్య, వర్ధిల్లి వీరయ్య, రాజు మహమ్మద్ అనే ముగ్గురు అమరులయ్యారు. వీరి స్మృతికి చిన్నంగా పరకాల అమరవీరుల మైదానంలో ఏర్పాటు చేసిన అమరుల శిలాఫలకానికి పూలమాలలు వేసి నివాళులర్పించేందుకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావలసిందిగా పరకాల స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం పక్షాన అధ్యక్షులు డాక్టర్ పి.విజయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేపాల నరసింహ రాములు, కమిటీ సభ్యులు కోరారు.



# నిమజ్జనానికి తరలిన గణపతులు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** గణపతి నవరాత్రుల్లో ఆ గణనాథుడికి పూజలు చేస్తే స్వామివారి కృప లభిస్తుందని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్ లోని ముకుందా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలను బహుమలుతను ప్రదానం చేశారు. ఫస్ట్ ప్రైజ్ వైష్ణవి, సెకండ్ ప్రైజ్ అమిత వర్షిని, థర్డ్ ప్రైజ్ అనూషలకు కార్పొరేటర్ మరుపల్ల రవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి కాలనీ కమిటీలు వివిధ సందర్భాలలో పోటీలను నిర్వహించి వారిని చైతన్య పరచాలని, సామాజిక సేవకు పాటుపడాలని మరుపల్ల రవి కోరారు. ఇట్టి కార్యక్రమంలో ముకుంద కాలనీ కమిటీ సభ్యులు ఉల్లి కవిత, రజిత, వాగ్దేవి భాస్కర్, నరేష్, ఉపేంద్ర, నాగరాజు, శ్రవణ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లోని గణపతులు గంగమ్మ ఒడికి చేరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com